విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పెంచల శ్యామ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. 8, 9, 10 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించార ఈసందర్భంగా ఎంపీడీవో పెంచల శ్యామ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుంది కాబట్టి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలు వినియోగించుకోవాలనీ ఆయన అన్నారు పేద ప్రజలకు ఆరోగ్య నిపుణులు చేత పలురకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు వ్యాధి నిర్ధారణ తర్వాత మందులను ఉచితంగా పంపిణీ చేస్తారు కాబట్టి ప్రతి ఒక్కరూ మీ ఇంటి ముందుకు వైద్య సిబ్బంది వచ్చి సేవలు అందించే విధానం ఆదర్శం బుచ్చిరె డ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని ప్రతి క్యాంపు ను ప్రజలకు ఆరోగ్య సేవలు పట్ల భరోసా కల్పించేందుకు స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని ప్రోత్సహిస్తున్నారు అని అన్నారు స్థానిక సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు శిబిరం వద్ద సహకరించడం అభినందనీయం పౌష్టికాహారం పట్ల ప్రజలలో అవగాహన కోసం అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషకాలతో కూడిన పదార్థాలు పరిశీలించడం జరిగినది. ఈ శిబిరాన్ని డాక్టర్ అహ్మద్ బాబు వినయ్ కుమార్ మనోజ్ కుమార్ ప్రత్యూష సమర్థవంతంగా నిర్వహించారు. వివిధ రకాల వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో కౌన్సిలర్లు శివకుమార్ రెడ్డి సత్యనారాయణ సచివాలయం కన్వీనర్లు సచివాలయం సిబ్బంది వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది గృహ సారథులు వాలంటీర్లు ఆశ వర్కర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిని కఠినంగా శిక్షించాలి

- రాజీకి వస్తే పైసలు ఇస్తామంటూ పోలీసుల భేరసారాలు
- మృతురాలి తండ్రి రఘురామయ్య కన్నీటి పర్యంతం

విశాలాంధ్ర - కావలి: వివాహమైన ఐదు నెలలకే అత్తారింట్లో శవమై తేలినప్పటికీ నిందితులను శిక్షించడంలో పోలీసు అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో చెప్పాలని మృతురాలి తండ్రి పోలుబోయిన రఘురామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో రఘురామయ్య విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లడుతూ నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రావూరుకి చెందిన గొల్లప్రోలు రాజేంద్రకి దగదర్తి మండలం బాడుగులపాడు గ్రామానికి చెందిన పోలుబోయిన దివ్య (21)కి ఐదు నెలల క్రితం పెద్దల సమక్షంలో వివాహం నిర్వహిం చామన్నారు. భార్యా భర్తల మధ్య జరిగిన చిన్నపాటి గొడవ చిలికి చిలికి గలివానగా మారిందని, సహించలేని భర్త రాజేంద్ర ఇంట్లో ఎవరూ లేని సమయంలో మరోసారి గొడవపడి అమ్మాయిపై దాడి చేసి తనకై తానే ఉరి వేసుకుని చనిపోయినట్లు ఒక పెద్ద డ్రామా చేశారని మృతురాలి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. వాళ్ళు ఉంటున్న ఇంట్లోనే అమ్మాయి దివ్య ఫ్యానుకు ఉరి వేసుకున్నట్లు తప్పుడు సమా చారంతో కేసు పోలీసులు నమోదు చేయడం దారుణం అని మృతురాలి బంధువులు ఆరోపించారు. అంతేకాకుండా పోలీసులు లంచాలు తీసుకుని పోస్టుమార్టం రిపోర్టులో తప్పుడు రిపోర్ట్ తయారు చేసి మాకు అన్యా యం చేశారని మృతురాలి తండ్రి మీడియా ముందు వాపో యాడు. ఫ్యానుకు ఉరి వేసుకుంటే మెడ కు ఎలాంటి గాయం లేకుండా శరీరం నిండా కొట్టిన గా యాలు ఉంటాయా? అని ప్రశ్నించారు. ఈ విషయమై అప్పటి జిల్లా కలెక్టర్ చక్రధర బాబు, జిల్లా ఎస్పీ విజయ రావు లను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందించిన ఉన్నతాధి కారులు దిశ పోలీస్ డిఎస్పి నీలం సురేష్ బాబుకు కేసును అప్పగించారన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో విచారణ జరపాల్సిన అధికారి నిందితుల వద్ద సొమ్ము తీసుకొని కేసును పక్కదారి పట్టించి, నింది తులకు సహకరించి, పత్రాలను తారుమారు చేసి, నీరుగార్చి, నిందితులకు పూర్తిగా సహకరించి కేసును అటకెక్కించి మృతురాలకు తీవ్ర అన్యాయం చేశారని కన్నీరు మున్నీరయ్యారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ప్రస్తుత జిల్లా కలెక్టర్ హరి నారాయణ్, ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి లు స్పందించి కందుకూరు డిఎస్పి కి కేసును అప్పగించి ప్రత్యేకంగా చూడాలని సిఫార్సు చేశారన్నారు. ఇవన్నీ తెలుసుకున్న గుడ్లూరు సీఐ, ఎస్సైలు బేరసారాలకు దిగి కేసుని రాజీ చేసుకోవాలని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంపిందెవరు తేలాలని, వారిని ఖటినంగా శిక్షించాలని ఆయన కోరుతున్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన 7వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు షేక్ అమీర్ మృతి చెందారు. బుధవారం కావలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆఫ్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, 7వ వార్డు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాపనబోయిన సురేష్, వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, మీరా సాహెబ్, ముస్తఫా, ఆత్మకూరు వెంకటేష్, సుబ్బు, పోలుబోయిన శివ, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 23వ వార్డుకు చెందిన బోదెపూడి చిన్న పెంచలయ్య ఉత్తర క్రియల కార్య క్రమంలో సుబ్బానాయుడు పాల్గొనివారిచిత్రపటానికిపూలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఆఫ్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, వార్డు అధ్యక్షులు వర్ధినేని వెంకటేశ్వర్లు నాయు డు, ప్రధాన కార్యదర్శి గోసు రవి యాదవ్, కార్యదర్శి అంబటి కిషోర్, గొట్టి పాటి మనోహర్, మ హేష్, మందపల్లి మాల్యాద్రి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఆఫ్కాబ్‌చైర్మన్ కొండూరుపాల్‌శెట్టి,మాజీమున్సిపల్‌చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, తెలుగు దేశంపార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, నరసింహారావు, ప్రసాద్, రామకృష్ణ, కిషోర్, వేమ రమేష్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, మాలకొండయ్య, కొండలరావు, జలదంకి రమణయ్య, పాల్గొన్నారు.

8వ వార్డు బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జ్ ఇంటూరు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం, 8వ వార్డు చైతన్య స్కూల్ వెనక పక్క, జాల రామయ్య రైస్ మిల్ ప్రాంతాల్లో బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఇంటింటి ప్రచారం నిర్వహించిన పార్టీ నాయకులు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలతో చంద్ర బాబు జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయారని, ప్రజలంతా చంద్రబాబు మద్ద తు పలకడాన్ని జగన్ జీర్ణించుకోలేక స్కిల్ డెవలప్మెంట్ అంశాన్ని తెరపైకి తెచ్చి అబద్దాల ప్రచారం చేస్తున్నారు - నాగేశ్వరరావు. అప్పుడు తండ్రి అధికారాన్ని పెట్టుకొని వేల కోట్లు దోచుకున్న జగన్, ఇప్పుడు అధికారం లోకి వచ్చాక కూడా రాష్ట్ర అభివృద్ధిని మరిచిపోయి, మద్యం, ఇసుక, గ్రావెల్ అమ్మకాలతో వేల కోట్లు దోచుకుంటున్నాడు - నాగేశ్వరరావు చంద్రన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించారు. ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి శూన్యం - నాగేశ్వరరావు. ఎవరి పరి పాలన బాగుందో ప్రజలే పోల్చి చూడాలి. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకండి - ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, నాయకులు అత్తోట మాల్యాద్రి, వడ్డేళ్ళ వెంకటరావు, దివి రవి శేఖర్, చిమ్మిరి రామచంద్ర ప్రసాద్, కలవకూరి మాధవరావు, కాకుమాని ఆంజనేయులు, కాకుమని శీను, దివి శ్రీధర్, నల్లూరి సింగయ్య, బోట్ల రమణయ్య, కల్లూరి వెంకటేశ్వర్లు, గుళ్ళా నరసింహం, చిమ్మిరి సురేష్, ఓరుగంటి వెంకట్రావు, పిడి కిటి పద్మ, చల్లా కృష్ణవేణి, రావి పద్మ, ఈదర రవణమ్మ, రావి జాలయ్య, రావి వెంకటేశ్వర్లు, అమ రా రామలింగయ్య, పిడికిటి రఘు, కొల్లూరి రమేష్ బాబు, గనిపినేని మల్లికా ర్జున, కల్లూరి శ్రీనాథ్, దివి వెంకటేశ్వర్లు దామచర్ల శ్రీనివాసులు, బెల్లం వెంకటేశ్వర్లు, నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, గోచిపాతల మోషే, మహర్షి శ్రీను, బెజవాడ ప్రసాద్, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, , షేక్ సలాం, కల్లూరి వెంకటేశ్వర్లు, బత్తిన మాల్యాద్రి, వలేటి వెంకటే శ్వర్లు, షేక్ రూబీ, కాకుమాని మాల్యాద్రి, షేక్ గౌస్ బాషా, సయ్యపుద్దీన్, షేక్ కరిముల్లా, వేముల ప్రసాద్, ముప్పవరపు వేణు, వల్లమూడి చెంచునారాయణ, వలేటి వెంక టేశ్వర్లు, ఓరుగంటి రా మ్మూర్తి, గుమ్మా శివ, లింగాబత్తిన మాల్యాద్రి, మనికే మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు..

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకుకందుకూరు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో కందుకూరు డిఎస్పి రామచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో క్లబ్ రోడ్డులో గంజాయి విక్రయిస్తున్న ముఠా, ను, తాగుతున్న ముఠాను 5 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 1600 గ్రాముల గంజాయి దాని విలువ సుమారు25000రు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి రామచంద్ర తెలిపారు. పట్టణ సీఐ నఫీజ్ భాష ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై హనీఫ్ భాష, గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్నారు. నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి గంజాయి ముఠాను చేదించినందుకు సిఐను, ఎస్సైను, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

కసుమూరు దర్గాలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కసుమూరు దర్గాలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వెంకట చలం మండలం కసుమూరు గ్రామంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి, రూ. 1.63 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రైన్లు, కసుమూరు దర్గా తిప్ప పైన మస్తాన్ వలిస్వామిభక్తులవసతిసముదాయమునకు ప్రారంభో త్స వాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికాకాణిగోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలోకేవలంశంకు స్థాపనలు మాత్రమే చేసిపనులు పూర్తి చేయడం విస్మరించారని, తమ ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క కసుమూరులోనే ఇప్పటివరకు రూ 8.80 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు మంజూరు చేశామని, పెద్ద ఎత్తున ఇంటి నిర్మాణాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు దేశ విదేశాల నుంచి కసుమూరు దర్గాకు విచ్చేసే భక్తులకు మౌలికసదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే కసుమూరు తిప్పపై మస్తాన్ వలి స్వామిపవిత్ర పాదాలు గల ప్రదేశానికి విచ్చేసే భక్తుల విశ్రాంతి కోసం8 గదులు,20 స్నానపు గదులను రూ 30 లక్షలతో నిర్మించి ప్రారంభించినట్లు చెప్పారు. వక్ఫ్ బోర్డు ద్వారా దర్గా అభివృద్ధి పనులకు కోటి రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో దర్గాలో భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు అడిగిన సిమెంట్ రోడ్లు,సైడ్ కాలువలను పూర్తిస్థాయి లోనిర్మించి ప్రారంభించినట్లు చెప్పారు.రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమంకోసం నిరంతరంపరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై మస్తాన్ వలి స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమేష్, ఎంపీపీ మంద కవిత, సర్పంచ్ కడివేడి శివ, సచివాలయ కన్వీనర్ మనోజ్, స్థానిక నాయకులు మందల వెంకట శేషయ్య, కోదండ రామి రెడ్డి, మండల స్థాయి అధికారులు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పరుసు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - కావలి: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కావలి పట్టణానికి చెందిన పరుసు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పరుసు వెంకటేశ్వర్లు మాట్లా డుతూ తనకు పార్టీ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమి ంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవా నంద్‌లకు ధన్యవాదాలు తెలిపారు. దళితుల సమస్యలపై పరిష్కా రానికి కృషి చేస్తూ భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయ దానికి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దళిత వ్యతిరేక నిర్ణయాలపై పోరాటంచేస్తామని,దళితులకుఅండగానిలుస్తామనితెలిపారు.భారతీయ జనతా పార్టీకి నిబద్ధత కలిగిన సేవకునిగా పనిచేస్తానని, భారతీయజనతాపార్టీసిద్ధాంతాలనుతప్పకుండాపాటిస్తాననిపేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర - కావలి: మున్సిపాలిటీ నూతనకమిషనర్ గా జి. శ్రావణ్ కుమార్ మంగళవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్ బదిలీపై వెళ్లగా శ్రావణ్ కుమార్ రాజమహేంద్రవరంలో పని చేస్తూ గ్రేడ్-1 ఆఫీసర్ గా ప్రమోషన్ పొంది కావలికి రావడం జరిగింది. పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తానని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ల సేవలు వినియోగించుకొని ప్రజలు సేవలు పొందాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు.

సంయుక్త సంరక్షణలోని పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి : వింజమూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న షేక్.బాబుల్ - రమీజా దంపతుల కుమార్తె షేక్ సాదియా పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు బుధవారం భోజనం ప్యాకెట్లు వితరణ చేసి చాక్లెట్స్ పంపిణీ చేశారు. షేక్ బాబుల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం ఆనవాయితీగా మార్చుకోని సేవలు కొనసాగిస్తూ ఉన్నామని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా గత మూడు సంవత్సరాలుగా తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగానే నేడు తమ పెద్ద కుమార్తె సాదియా పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు కొనసాగిస్తామని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రమీజ, సాదియా, సఫియ,షేక్.అలీఫ్, సంస్థ సభ్యులు యమ్ వియన్ ప్రసాద్ రావు,సంస్థవ్యవస్థాపకఅధ్యక్షుదు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

లబ్ధి దారులకువెంటనేపథకాలు అందేలా చర్యలు తీసుకోండి: నేదురుమల్లి

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలం లోని నెల్లేపల్లి సచివాలయం పరిధిలోని తుమాయి, రెగడపల్లి గ్రామాలలో బుధవా రం సర్పంచ్ మోహన్ అధ్వా ర్యాన జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్హత వుండి పథకాలు అందనిలబ్ధిదా రులకు వెంటనే పథకాలు అందె లా చర్యలు తీసుకోవాలని,అధి కారులను ఆదేశించిన తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వేంకటగిరి నియేజకవర్గసమన్వ య కర్త నేదురుమల్లి రాంకుమా ర్ రెడ్డి,వీరితో పాటు మండల ప్రముఖులు ఎఎంసి మాజీ చెర్మ న్ పాపకన్ను మధుసూధన రెడ్డి మండల వైఎస్ఆర్సీపి అధ్యక్షు లు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల వ్వవసాయ సలహా మండలి చెర్మన్ నెల్లూరు రవీం ద్రారెడ్డి,మండల జెసిఎస్ ఇంచా ర్జీ దందొలు లక్ష్మీనారాయణరెడ్డి శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి, పాల్గో న్నగడప గడపకు మన ప్రభుత్వంకార్యక్రమంలోతూమ్మాయి, రెగడపల్లి గ్రామంలో పరిటిస్తు న్నా నేదురుమల్లి రామ్ కుమా ర్ రెడ్డి కి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు,జగనన్న సంక్షేమపథకా లు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ ప్రతి గడపలో అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భం గా జగనన్న సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగితెలు సుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారు లకు వెంటనే ఆ పథకాలు అం దేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు . ఈ కార్యక్రమములో మండల నా యకులు,పట్టణ వైఎస్ఆర్సిపి అధ్రక్షులు మాదమాల పిచ్చి రెడ్డి,ఉమామహేశ్వరరెడ్డి, బొడ్డు మధుసూధన రెడ్డి ఏటూరు విజయ శేఖర్ రెడ్డి,ఎంపిటిసి బుజ్జిరెడ్డి, కోళ్ళ కొండయ్య, స త్తు పెంచల స్వామి,గెడ్డం వేం కట రమణారెడ్డి, నాయకులు, అధికారులు,సచివాలయం సి బ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రీజనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యకలాపాలు తాత్కాలిక భవనంలో ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: కేంద్ర ప్రభుత్వ విద్యా మం త్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరులో ఏర్పాటు చేసిన రీజనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ తాత్కాలిక భవనంలో దసరా తర్వా తనుంచికార్య కలా పాలను ప్రారంభిస్తున్నట్లు మైసూరు రీజనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ ప్రొ. శ్రీకాంత్ ఫోన్ ద్వారా భారత దేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ఆనందం వ్యక్తం చేసిన ఆయన, 2016లో ఈ విద్యా సంస్థ కేటాయింపు కోసం చొరవ తీసుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా స్థలాన్ని కూడా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభం కావటం ఆనందదాయకమన్న ఆయ న, త్వరలోనే సొంత భవనం దిశగా అడుగులు పడాలని ఆకాం క్షించారు. ఉపాధ్యాయ విద్య, నైపుణ్య కార్యక్రమాలను అందించే ఈ జాతీయ స్థాయి విద్యాసంస్థ ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో కీలక పాత్ర పోషించగలదని పేర్కొన్నారు. 2016 డిసెంబర్ లో ఈ సంస్థకు శంకుస్థాపన జరిగి, రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటా యించి నప్పటికీ, స్థలానికి సంబంధించిన కొన్ని ఇబ్బందుల కారణంగా నిర్మాణం ఆలస్యమౌతున్న విషయం తన దృష్టికి వచ్చిందని ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని స్థల వివాదాన్ని పరిష్కరించుకుని, ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయగలిగితే రీజనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా చొరవ తీసుకుని ప్రభుత్వాన్ని సంప్రదించి ఈ సమస్యనుత్వరితగతిన పరిష్కరించుకోవాలనిఎన్ సిఈఆర్ టి.సిబ్బందికి ఆయన సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుంది

జెసియస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: రాష్ట్రంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సేవలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్య నిపుణులు చేత పలురకాల వైద్య పరీక్షలు నిర్వహి స్తున్నారు . స్థానిక సచివాలయం 10 బూడిద పాలెం పరిధిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశా లలో ఈరోజు జరి గిన క్యాంపులో జెసియస్‌కో ఆర్డినేటర్ ముప్పవ రపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి కుటుం బానికి అండగా నిలిచి వుంటుందన్నారు . ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ఉచి తంగా వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహి స్తున్నారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు జిల్లాలో మాదిగలకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలతో పాటు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మహిళా అధ్యక్షు రాలు పల్లాల సునీత ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ నందిగం సురేష్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ పలువురు నేతలకు వినతి పత్రాలు అందజేశారు. నెల్లూరు నగరంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ లో బుధ వారం ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ బస్సు యాత్ర - సన్నా హక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు సమృద్ధిగా నిధులు కేటాయించా లన్నారు. ఈ కార్యక్రమంలో మన ఎంఆర్‌పిఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకులూరి శ్రీనివాసులు మరియు మన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధవరపు పెంచలయ్య మరియు మన ఎంఆ ర్‌పిఎస్ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కాకులూరి సీనయ్య కటారి శివ పాల్గొన్నారు.

ఆటోలు ఢీకొని విద్యార్థులకు గాయాలు

విశాలాంధ్ర - కావలి : రెండు ఆటోలు ఢీకొని నర్సింగ్ విద్యార్థులకు గాయాలు అయిన సంఘటన కావలి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగింది. పట్టణంలోని టీచర్స్ కాలనీ సమీపంలో కావలి నుండి కోవూరుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నర్సింగ్ స్టూడెంట్స్ తో వెళ్తున్న ఆటోను ముసునూరు వైపు నుండి కావలి వైపు వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న 7 మంది నర్సింగ్ స్టూడెంట్స్, ఆటో డ్రైవర్ శివయ్యకు స్వల్ప గాయాలైనాయి. వారందరినీ కావలి గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్చి చికిత్స అందించారు. కావలి రూరల్ ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి అన్నారు నగర పంచాయతీ పరిధిలోని వవ్వేరు 19వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో పొదుపు గ్రూపు సభ్యులకు సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సమాఖ్యలో గ్రూపులో 30 ఉన్నాయన్నారు ఇది రెండో సమావేశం జరుగుతోందని తెలిపారు వైయస్సార్ ఆసరా గ్రూపులు 0 వడ్డీ గ్రూపులో 23 జగనన్న తోడు గ్రూపులు 20 మంది ఈ సమయాలు ఉన్నారని తెలిపారు ఏడు గ్రూపులలో గ్రూపుకు రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు జగనన్న తోడు 20 మందికి పదివేల రూపాయలు చొప్పున ఇచ్చామన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ లలితా రెడ్డి మాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశంలో 30 గ్రూపులోగాను 300 మంది, సభ్యులు ఉన్నారు అన్నారు వీరిలో 18 గ్రూపులకు ఆసరా వచ్చినట్లు తెలిపారు 25 గ్రూపులకు సున్నా వడ్డీ వచ్చిందన్నారు అన్ని గ్రూపులు ఏ గ్రేడ్ లోనే ఉన్నాయన్నారు బ్యాంకులను తీసుకున్న సభ్యులందరూ ఏదో ఒక విధంగా ఉపయోగించమని తిరిగి ప్రతినెల క్రమం తప్పకుండా కడుతున్నారని ఆమె తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు మహిళలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు మెప్మా సీఈవో నర్మదా మాట్లాడుతూ 19వ వార్డులో వవ్వేరు సమాఖ్య జనరల్ బాడీ సమావేశం నిర్వహించామన్నారు ఈ సమావేశం ఉద్దేశం ఈ సంఘానికి సంవత్సరంలో రోజులు ఏమి పథకాలు అందించాము ఇంకా ఏమి అందించబోతున్నామని తెలిపేందుకే ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ గ్రూపులో ఏ విధంగా నడుస్తున్నాయి ఏ ఏ గ్రేడ్లు నడుస్తున్నాయని తెలుసుకునేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

రాపూరు స్థానికగ్రంధాలయంలో విద్యార్థులకు కథలు,కథనాలు అటలపై శిక్షణ

విశాలాంధ్ర - రాపూరు: దశరా శరన్నవ రాత్రి వేడుకలు సంద ర్భంగా విద్యార్థులకు సెలవుల కారణంగా రాపూరు లోని గ్రం ధాలయంలో గ్రంధాలయ ఇ న్చార్జి జె.ధనమ్మ విద్యార్థులకు శిక్షణా తరుగుతులు నిర్వ హించారు. నాల్గవ రోజు బుధవారం పిల్లలకు కథలు, కథనాలు, మ హనీ యులు జీవిత చరిత్ర విశే షాలు,ఆటల గురించి సంబంధి త మెదావులచె విద్యార్ధు లకు తెలియ పరచడం జరిగింది. తదుపరి మిఠాయిలు పిల్లలకు పంపిణీ చెయడం జరిగింది. ఈ కార్యక్ర మములో ఉపాధ్యా యులు, గ్రంధాలయ సహాయ కులు వేంకటేశ్వర్లు, పాఠకులు, పిల్లలు పాల్గోన్నారు.

శ్రీ మహలక్ష్మీ దేవి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు లోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ మహ లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం మిచ్చారు. రాపూరు పంచాయతీ లోని మ ద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీఅయ్య ప్ప దేవాలయంలో శ్రీ మహలక్ష్మీ అమ్మవారికి జరుగుతున్న దశ రా శరన్నవ రాత్రుల ఉత్సవాలలో నాల్గవ రోజు శ్రీ మహాలక్ష్మిదేవి బుధవారం ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శన మిచ్చారు, భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తు లు స్వీకరించారు. ఆలయకమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

టిడిపి నుండి నేదు రుమల్లి సమక్షంలో వైయస్సార్సీపిలో 30 ఎస్‌టి కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - రాపూరు: తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు వెంకటగిరి నియేజక వర్గ సమ న్వయ కర్త నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి సమక్షంలో మండల ప్రముఖులు ఎఎంసి మాజీ చెర్మ న్ పాపకన్ను మధుసూధన రెడ్డి వైఎస్ఆర్ సిపి మండల అధ్రక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి మండల నాయకులు(రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భర్త)భూపతి జయరామయ్య నేతృుంతంలో రాపూరు మేజర్ పంచాయతీ లోని రాపూరుసచి వాలయ 1 పరిధిలోని వాటర్ ట్యాంక్, మల్లమ్మ గుంట, ఆంజ నేయపురం లోని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్‌టిలు 30 కుటుంబాలు బుదవారం మద్దు ల మడుగు సెంటర్‌లోని తెలుగుగంగ గెస్ట్ హౌస్ కి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ డెవల ప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షం లో వైఎస్ఆర్ సిపి తీ ర్థం పుచ్చుకున్నారు. నేదురు మ ల్లి అందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగారామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూవైఎస్ఆర్సిపి చేసే పథకాలు,అభివృద్ధి చూసి వైఎస్ఆర్ సిపి పార్టీలో చేరినం దుకు వారందరికీ అభినందన లు తెలియజేశారు నన్ను నమ్మి నా ఆధ్వర్యంలో చేరిన మీ అం దరికీ అండగా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

నగరంలో వైఎస్ఆర్ జెండా తిరిగి ఎగరవేయటమే మా లక్ష్యం

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : నెల్లూరు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ ని కలిసిన 9వ వార్డ్ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ నాయకుడంటే అనిల్ కుమార్ యాదవ్ లాగా ఉండాలి నమ్ముకున్నా కార్యకర్త కోసం ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తి అనిల్ కొంతమంది వ్యక్తుల వల్ల దూరంగా ఉన్నాను. నన్ను ఎప్పుడూ కూడా ఒక తమ్ముడిలాగే చూశా డు.నా జీవితకాలం రాజకీయాల్లో ఉన్న లేకపోయినా నా ప్రాణం ఉన్నంతవరకు అనిల్ అన్నతోనే ఉంటాను రాజశేఖర్ తెలిపారు

పుస్తక పఠనం పై అవగాహన...

విశాలాంధ్ర - మర్రిపాడు: ప్రభుత్వం పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించిన దృష్ట్యా విద్యార్థులు తీరిక సమయాన్ని సద్వినియోగం చేసుకో వాలని మర్రిపాడు ఇంచార్జ్ గ్రంథాభాండా డి. నారాయణ తెలిపారు. బుధవారం విద్యార్థులను గ్రంధాలయానికి ఆహ్వానించి వారికి పుస్తక పఠనం పై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ లు, టీవి లు చూడడం కన్నా మంచి పుస్తకం చదవడం కంటికి, వంటికి మంచిదని అభిప్రా యపడ్డారు. "చిరిగిన చొక్కా నైనా తోడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో "అని ఏనాడో పెద్దలు పుస్తకం యొక్క ప్రాధాన్యత ను తెలిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో కదిరినాయుడు పల్లి పుస్తక పంపిణీ కేంద్ర నిర్వహురాలు బి. ప్రభావతి, స్థానిక తపాలా ఉద్యోగి ఖాజారంతుల్లా పాల్గొన్నారు.

బాబుతో నేను కార్యక్రమంలో కొండ్లపోడి

విశాలాంధ్ర - రాపూరు: తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు నా రా చంద్ర బాబు అక్రమ అరెస్టు కు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు ఉపా ధ్యక్షులు, క్లస్ట ర్ 3 ఇంచార్జీ కొండ్లపోడి రాఘవ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఐటి డిపి ఛాంపియన్ సి హెచ్ రంగా రావు అధ్వార్యాన బాబుతో నే ను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ్ల పొడి శివారెడ్డి,పార్టీ నాయకు లు పాల్గొన్న కార్యక్రమ ములో కొండ్లపోడి మాట్లాడుతు రా పూరు మండలం లోని క్లస్టర్ త్రీ పరి ధిలో వెంకటగిరి నియోజక వర్గమాజీఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ ఆదేశాల మేరకు బాబుతో నేను కార్యక్రమంనిర్వహించడం జరిగిందని తెలియ జేసారు.

మధు కైటభవద అలంకారంలో కామాక్షితాయి

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: దసరా ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం శ్రీ కామాక్షితాయి అమ్మవార్లు మధుకై టబవధ అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు అలంకార మహొత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారిని రకరకాల పూలతో అలంకరించారు విశేష స్వర్ణ ఆభరణాలతో అలలారుతున్న అమ్మవారిని భక్తులు సందర్శనాత్మక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువు తీర్చారు ఈ సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదంలో అందజే శారు భక్తులకు ప్రసాదములు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాట్లను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు ఈవో గిరి కృష్ణ పర్యవేక్షించి భక్తులకు ఎలాంటి సౌకర్యాలకు గురికాకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు .

సమస్యలు తెలుసుకొని సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశం: కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: మండల పరిధిలోని సమస్యలను సంతృప్తికరంగా మండల స్థాయి లోనే పరిష్కారించేలా "మండల స్థాయి జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారా యణన్ పేర్కొన్నారు. బుధవారం మర్రి పాడు మండల పరిషత్ కార్యా ల యంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జా యింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డీఓ కరుణకు మారి, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి లతో కలసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్క రించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి స్పందన కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతున్నదని, ప్రజల సమస్యలను మరింత సంతృప్తికరమైన స్థాయిలో పరిష్కరించే ఉద్దేశ్యంతో 2023, మే 9వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభిం చిందన్నారు. దూరప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి రాలేని గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడి కక్కడే సంతృప్తికర స్థాయిలోనే పరిష్కరించడం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్య మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలననుసరించి ముందుగానే షెడ్యూలు ప్రకటించి ప్రతి బుధవారం, శుక్రవారం మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మర్రిపాడు మండల కేంద్రంలో జగనన్న కు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జగనన్న కు చెబుదాం కార్యక్ర మంలో పలు సమస్యలపై ప్రజల నుండి 275 అర్జీలు రావడం జరిగిందని, ఈ అర్జీల్లో సుమారు 90 శాతం భూ సంబంధిత సమస్యలపై అర్జీలు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ అర్జీలను పూర్తీ స్థాయిలో పరిశీలించి నిర్దిష్టమైన గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్థానిక శాసన సభ్యులు నియోజక వర్గ పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసు కోవడంతో పాటు అధికారులతో సమావేశమై నియోజక వర్గ పరిధిలోని సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న జగనన్న కు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యలకు మరింత సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపేలా అధికారులు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్డిఎ, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, హేనా సుజన్, సిపిఓ ఏఎస్ రాజు, డిటిసి చందర్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, పలువురు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి వైద్యానికి ప్రభుత్వం భరోసా

విశాలాంధ్ర - ఉలవపాడు : ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని చేపట్టిందని ఉలవపాడు లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డితెలిపారు. వైద్యుల సలహాలను పాటించి, ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు ఉలవపాడు సచివాల యపరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపీడీఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యమిస్తోందన్నారు. 'ఫ్యామిలీ డాక్టర్ ద్వారా సచివాలయాల పరిధిలో రోగుల ఇళ్లకు వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటోందని, వారి వ్యాధులను గుర్తించి తగిన వైద్యం అందిస్తోందని అన్నారు.ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు పేదలకు ఉచిత వైద్యం అందుతుందని తెలిపారు. స్పెషలిస్టు వైద్యులు కూడా అందుబాటులో ఉంటారన్నారు.ప్రతి పేదవాడికి ఇంటి చెంతనే వైద్యం అందిం చాలనే బృహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని ఈ శిబిరాలలో నిపుణులైన వైద్యులతో ఉచితంగా జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి శిబిరాన్ని పరిశీలించి వారు తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార వంటకాలను చూసి వాటిలో మునగాకు యొక్క ప్రాముఖ్యతను బీరకాయ వల్ల షుగర్ కంట్రోల్ చేసుకోవాల్సి చేసుకునే విధానాన్ని తెలియచెప్పి అందరూ అవగాహన కలిగి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసి అందరికీ డిస్ప్లే చేసిన అంగన్వాడీ సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెంచమ్మ అంగన్వాడి సూపర్వైజర్ డాక్టర్ రమ్య జ్యోతి స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

నేడు కేశవరం సచివాలయ పరిధిలో గడపగడపకు జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - జలదంకి: నేడు కేశవరం సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జలదంకి ఎంపీడీవో శ్రీధర్ బాబు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాల న్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు 20 రోజులుగా సర్వే నిర్వహించి, అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి టోకెన్లు జారీ చేయడం జరిగిందన్నారు.సర్వే సమయంలో ఇంటి వద్ద లేకుండా గ్రామానికి వచ్చిన సీనియర్ సిటిజన్లు ఎవరైనా కూడా ఆరోగ్య సురక్షణలో ఓపి నమోదు చేసుకుని వైద్య సేవలు పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

ముస్లిం మైనారిటీగురుకుల పాఠశాలను అక్క చెరుకుపాడు నూతన భవన్లోకి వెంటనే మార్చాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో వహాబ్ పేట లో పరీవార్ ఫంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆటోనగర్ లో శిధిలావస్థలో ఉన్న గురుకుల పాఠశాలను అక్క చెరుకుపాడు నూతన భవన్లోకి మార్చాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జియా మాట్లాడుతూనెల్లూరు ఆటో నగర్ ప్రాంతంలో మైనారిటీ గురుకుల ప్రభుత్వ పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు భవనంలో నడుపుతున్నారు. ఇది చాలా పురాతనమైన భవనము, విద్యార్థులు సుమారు 250 మంది ఉన్నారు, సరైన వసతులు లేవు, ఈ భవనము ఇండస్ట్రియల్ ఏరియా లో ఉన్నందు వలన కాలుష్యం ఎక్కువై విద్యార్థులు తరచూ అనారోగ్యంపాలవుతున్నారు, భవనంబాడుగానెలకులక్షరూపాయలు చెల్లిస్తున్నారు ఈ భవనం శిథిలావస్థకు చేరింది. పాత భవనం కూలి పోయే పరిస్థితి ఉంది. వీటికి పరిష్కారం కోసం గత ప్రభుత్వము కొత్తూరు అక్క చేరువుపాడులో 10 ఎకరాలలో 15 కోట్ల రూపాయలతో ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాల నూతన భవనము నిర్మాణము చేశారు, ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ నాయకులు అజీజ్, లతీఫ్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు రషీద్, ముఫ్తీ అబ్దుర్ రేహేమాన్, అజీజ్, ఆబిద్, ఫైజుల్, కాంగ్రెస్పార్టీ నాయకులు ఫయాజ్ , అల్లాఉద్దీన్, మొయినుద్దీన్, , ఉమర్ అనే నేను, అజ్మల్ ఖాన్, సమిఉల్లా, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో ఆదిలక్ష్మి తయార్ ధైర్య లక్ష్మి రూపం లో భక్తులకు దర్శనం మించారు

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు మండలం లోని పెంచలకోన క్షే త్రమునందు స్వయంభూ గా వెలసి భక్తుల ఇలవేల్పుగా వె లుగొందుచున్న స్వయంభూ శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వా మి వారి పట్టమహిషి ఆదిలక్ష్మి తాయారు కి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తేదీ:18 బుధవారం ఉదయం మూల మూర్తి అమ్మవారికి వస్త్రములు సమర్పణ మరియు పుష్పాలం కరణ ఉ.10గం లకు స్నపనతి రుమంజనం సా.6. గం లకు ధైర్యలక్ష్మి అలంకారము లో భ క్తులకు దర్శనం మిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా వల్లమాల రమేష్, శ్రీలత, శ్రీ పీర్ల పెంచల నరసయ్య యాదవ్ బ్రదర్స్ నిర్వహించారు.

జలదంకి మండలంలో వర్షాభావం...

----- కేవలం 30 ఎకరాలలో మెట్ట పైర్లు -----

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థి తులు నెలకొన్నాయి. మూడు నెలలుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలలో రైతన్నలు దుక్కులు చేసుకోగా, కొంతమంది రైతులు వరి సాగు కు నారు పోసేందుకు కయ్యలు సిద్ధం చేసుకుని వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. చినుకు జాడ లేకపోవడంతో, రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. నాలుగు సంవత్సరాలుగా ఎటు చూసినా నీళ్ళు పారుతూ పచ్చని వాతావరణం నెలకొనగా, ఈ సంవత్సరం అందుకు భిన్నంగా అక్టోబర్ నెల సగం దాటినా కూడా ఎక్కడ చుక్క నీరు కనిపించడం లేదు. ఉష్ణోగ్రతలు పెరిగి విపరీతంగా ఎండలు కాస్తు%శీ%దడంతో, బోర్ల కింద వరి నారు పోసేందుకు కూడా రైతన్నలు వెనుకాడుతున్నారు. మండలంలో ప్రతి ఏటా దాదాపు 3వేల ఎకరాలు మినుము పెసర పంటలు సాగయ్యేది. ఈ సంవత్సరం ఇప్పటివరకు 30 ఎకరాలలోనే మెట్ట పైరు సాగయినట్లు సమాచారం. చోడవరంలో తప్ప ఏ ఒక్క గ్రామంలోనూ మెట్ట పైరు సాగు కాలేదంటే పరిస్థితి ఎలా తయారైందో అని చెప్పాల్సిన పనిలేదు. మరో నెల రోజులలో వర్షాలు కురవకపోతే తీవ్ర దుర్భిక్షం ఎదుర్కోవాల్సి వస్తుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాజరాజేశ్వరిఆలయంలో ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: దసరా పండుగను పురస్కరించుకుని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగే నవరాత్రుల ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్,అధికారులను ఆదేశించారు. స్థానిక ఆలయాన్ని అధికారులతో కలిసి బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులూ దేవస్థానంలో పారిశుధ్య నిర్వహణ పనులను నిరం తరం చేపట్టాలని సూచించారు. భక్తులకు అవస రమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిరంతరం మంచినీటి సౌకర్యం అందు బాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు .ఆధ్యా త్మికతకు భంగం వాటిల్ల కుండా జాగ్రత్తలువహిం చాలని, భక్తులకుఎలాంట "అసౌకర్యాలుకల ుగకు ండా తగినచర్యలు తీసుకోవాలని కమిషనర్అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థఇంజనీరింగ్,శానిటేషన్విభాగం అధికారులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల హాస్పటల్కు స్పెషలిస్ట్ డాక్టర్ రాక

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: తిరుపతిలోని అమర హాస్పిటల్లో చిన్నపిల్లల ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ వి.దుర్గాప్రసాద్ ఈనెల 18న శుక్రవారం మన నెల్లూరులోని నక్కల వారి సెంటర్ బృందావనంలోని శ్రీ లలిత ఆర్థోకేర్ హాస్పిటల్కు విచ్చేస్తున్నారని డాక్టర్ శశాంక్ అమర హాస్పిటల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు కావున పుట్టుకతో అంగవైకల్యం పాదాలు వంకర నరాలు సంబంధిత జబ్బులు సెరిబ్రల్ పాలసీ చిన్నపిల్లల్లో విరిగిన ఎముకలు ఆపరేషన్ వంకరగా ఉన్న మోకాళ్ళను సరి చేయుట సెప్టిక్ ఆర్థరైటిస్ ఎముకల ఎత్తుతగ్గుదల సరి చేయుట గ్రోత్ మోడ్యు లేషన్ పిల్లల్లో స్పోర్ట్స్ గాయాలకు ఎముకలు విరిగిన వంకర గా అతుక్కున్నవారికి వెన్నుపూస వంకరగా ఉన్న వారికి వంకర కాళ్లు దొడ్డికాళ్ళు ఉన్నవారికి డాక్టర్ గారు ఉచితంగా పరీక్షించే అవసరమైన వాళ్ళకి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ నిర్వహించబడునని సరైన చికిత్స మరియు నవజాత శిశువులలో ఆర్థోపెడిక్ సమస్యలన్నిటికీ చక్కటి పరిష్కారం పొందవచ్చు అన్నారు మన నెల్లూరు జిల్లా నుంచి ఇంతకుముందు ఎంతోమంది చిన్నపిల్లలు పుట్టుకతో వచ్చిన అంగవైకల్యం ను సరిచేసుకునుటకు తిరుపతికి చెన్నై లాంటి మెట్రో సిటీలకు వెళ్ళవలసి వచ్చేది ఇప్పుడంత దూరం ప్రయాణించే అవసరం లేకుండా మనం నెల్లూరులోనే అవుట్ రిచ్ క్లినిక్ ప్రారంభించడం జరిగింది ప్రతి నెల మూడో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డాక్టర్ గారు అందుబాటులో ఉంటారని అమర హాస్పిటల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు.

స్పాస్టిక్ సెంటర్ నందుఅన్నవితరణ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా శాఖ నిర్వహిస్తున్న యం.ఎస్.ఆర్. స్పాస్టిక్ సెంటర్ నందు బుధ వారం కీర్తిశేషులు దాసరి అనంత పద్మనాభం ప్రధమ వర్ధంతి సందర్భముగా కుటుంబ సభ్యులు దాసరి హైమవతిబీ దాసరి రాజేంద్ర ప్రసాద్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ స్పాస్టిక్స్ సెంటర్ అడ్వైసర్ దాసరి దుర్గాప్రసాద్ శ్రీ దాసరి కిరణ్120 మంది స్పాస్టిక్స్ సెంటర్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రెడ్ క్రాస్ సిబ్బందికి గావించారు. ఆనంతరము దసరా అన్నవితరణపండుగను పురస్కరించుకునిస్పాస్టిక్స్ సెంటర్ కు సెలవలు ప్రకటించినందున న ముందస్తు దసరా వేడుకలలో దాసరి రాజేంద్ర ప్రసాద్ దసరా ప్రసస్తాన్ని స్పాస్టిక్స్ సెంటర్ మానసిక దివ్యాంగులైన పిల్లలకు వారి తల్లిదండ్రులకు రెడ్ క్రాస్ సిబ్బంది తెలియజేస్తూ, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ శ్రీ గురునాద రావు, వైస్ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వరి, ఫిజియోథెరపిస్ట్ లు వాసు, నవీన్, అక్తర్ యితర ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు జిల్లాలో మాదిగలకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలతో పాటు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ నందిగం సురేష్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ పలు వురు నేతలకు వినతి పత్రాలు అందజేశారు. నెల్లూరు నగరంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ బస్సు యాత్ర - సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల అవుతున్న మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పిం చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్పొరే షన్ ను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు సమృద్ధిగా నిధులు కేటాయిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మన ఎంఆర్పిఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకులూరి శ్రీనివాసులు మరియు మన ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధవరపు పెంచలయ్య మరియు మన ఎంఆర్పిఎస్ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కాకులూరి సీనయ్య కటారి శివ పాల్గొన్నారు....

జనసేన పై బుడద చల్లే ప్రయత్నాలు మానుకో..

-పవన్ కళ్యాణ్ ను సీఎం చేయడమే మా లక్ష్యం

-జనసేన పార్టీ జిల్లా నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: తమ పార్టీని వీడిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన పార్టీ పై బుడద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని, జనసేన పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, గురుకుల కిషోర్ ధ్వజమెత్తారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను నాదెండ్ల మనోహర్ పై వినోద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. అటువంటి అసత్య ఆరోపణను చేయడం మానుకోవాలని హితవు పలికారు. రాజకీయాలు హుందాగా ఉండాలని దిగజారిన, అసత్య ఆరోపణ విమర్శలు చేయరాదన్నారు. తమ నేత పవన్ కళ్యాణ్ కు అండదం డలందిస్తూ, నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యునిగా వ్యవహరిస్తున్నారని ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఆయన నిజాయితీపరుడుగా రాజకీయాలలో హుందాగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. అటువంటి వ్యక్తిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వినోద్ రెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, తాము ఖండిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ సీఎం చేయడమే తమ లక్ష్యం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో తమ పార్టీకి విశేషా దరణ లభిస్తుందని, ఓర్వలేకనే ఇటువంటి బురద చల్లే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఆత్మకూరు, కావలి, సూళ్లూరు పేట ఇన్చార్జులు నలిశెట్టి శ్రీధర్, అలహరి సుధాకర్, ఉయ్యాల ప్రవీణ్ కుమార్, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, చిరంజీవి యువత నాయకులు రవి, సురేష్, హరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు త్వరలో బయటికి వస్తారు

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంల బయటికి అతి త్వరలో వస్తాడని తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు నగర పంచాయతీ పరిధిలోని 18వ వార్డులో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమం నిర్వహించారు ప్రతి గడపకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేశారు చంద్రబాబు నాయుడు గర్జించిన సింహాల బయటికి వస్తారని వైఎస్ఆర్సిపి పార్టీ మీద గర్జించబోతున్నారని అన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రసన్న కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తరుణంలో నగర పంచాయతీలో అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్ల స్థలాలు కంపెనీలు లబ్ధిదారులకు 9 ఎంకనాలు స్థలం ఇచ్చి చాలీచాలని ఇల్లు నిర్మించారని తెలుగుదేశం ప్రభుత్వంలో 12 అంకణాల స్థలం ఇస్తే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో 9 అంకణాలకే పరిమితం చేశారన్నారు నెల్లూరు పర్యటనలో విజయసాయి రెడ్డి రాష్ట్రంలో సంపూర్ణ మధ్య నిషేధం జరిగిందని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మద్యం రేట్లు అధికంగా పెంచడం వల్ల మద్యపానం నిషేధం జరిగిందన్నారు విజయసాయిరెడ్డి ఒక్కసారి నియోజకవర్గంలో గాని జిల్లాలో గాని పర్యటిస్తే ఎక్కడ మద్యం షాపులు మూతపడ్డాయో చూపించాలన్నారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సందుకి బెల్ట్ షాపులు పేల్చాయ్ అన్నారు ఈ ముందు తాగడం వల్ల పేద ప్రజలు నానా అవ స్థలు పడుతూ హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు వైఎస్ఆర్సిపి పార్టీ అధికారం చేపట్టాక ఎప్పుడు లేనంత విధంగా మద్యం షాపులు బార్లు బెల్ట్ షాపులు వెలిశా యన్నారు ప్రజలు తాగుతున్న మద్యం వైయస్సార్సీపి మంత్రులు ఎమ్మెల్యేలు తాగగలరని ప్రజలు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు గతంలో మద్యం తక్కువ రేట్లకే విక్రయించిన ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం పాండిచేరి నుంచి పది రూపాయలకే మద్యం కొనుగోలు చేసి జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లను తగిలించి పది రూపాయలు కొనుగోలు చేసిన కోటర్ బాటిల్ 150 రూపా యలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారన్నారు ఇలా బాటిలపై తగిలించే స్టిక్కర్లు జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నెరవేర్చుకునేందుకే క్వార్టర్ బాటిల్ పైన స్టిక్కర్లు వేస్తున్నారని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గం లో 2024 లో ఖచ్చితంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుస్తారని ప్రజలు ఆశీర్వదించడం జరిగిందన్నారు ఈ కార్యక్ర మంలో కృష్ణ చైతన్య వీరేంద్ర చౌదరి దొడ్ల కోదండరామిరెడ్డి అమరేందర్ రెడ్డి బత్తల హరికృష్ణ ఎంవి శేషయ్య దుగ్గిశెట్టి హరినాథ్ రామానాయుడు మహేష్ నాయుడు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితులకి సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం

- మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ బస్సు యాత్ర జరగనున్న నేప థ్యంలో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకి సంబందించిన సన్నాహక సమావేశం నేడు నెల్లూరు కస్తూరిభా పాఠశాల ఆవరణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళితులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని అందుకు కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా రాజకీయ పదవులలో ప్రాధాన్యం లాంటి ఎన్నో మేళ్లను పొందడమే కారణమని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి లాంటి ఎన్నో కార్యక్రమాలు నేడు కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అమల వుతున్నాయని ఇవి ఇలాగేకొనసాగాలిఅంటే మరో సారిజగన్మో హన్రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని తెలియజేసారు దళితులకి సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమని బస్సు యాత్ర ద్వారా మనకు జరిగిన మేళ్ళన్ని ప్రజలకి వివరించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అందరంకలిసి కట్టుగాపనిచేయ వలసి నసమయం ఆసన్నమైనదనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, వెలగ పల్లి వరప్రసాద రావు, ఎమ్మెల్సీ మేరుగ మురళి, బల్లి కళ్యాణ్, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ, షెడ్యూల్ కులాల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకొరకే "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం

- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన "జగనన్న ఆరోగ్యసురక్ష"కార్యక్ర మాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కార్య దర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధి లోని స్థానిక పడారుపల్లి, ఎన్ బిటి కాలనీ, ఏసినగర్ మల్లెల సంజీవయ్య పాఠశాల, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను కమిషనర్ వికాస్ మర్మత్ బుధవారం తనిఖీ చేశారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో ప్రణాళి కాబ ద్ధంగా నిర్వహించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపా యాలు అవసరమైన అందరికీ చేరువయ్యేలా సచివాలయం హెల్త్ సెక్రె టరీలు కృషి చెయ్యాలి అనికమిష నర్సూ చించారు.వైద్య శిబిరాల్లో పరీక్షలు, వైద్య సేవలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని కమిషనర్ వివరిం చారు."జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమ అమలును అన్ని ఆరోగ్య కేం ద్రాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహి స్తున్నామని,సదరుఅవకాశాన్ని ప్రజలం దరూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సదుపాయాలు పొం దాలని కమిషనర్ ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెం కట రమణ, జిజియా బాయి, మెడికల్ అధికా రులు,ప్రసాద్, హెల్త్ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద నవరాత్రుల సందర్భంగా ఈరోజు అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు నిర్వ హించడం జరిగింది. ధనలక్ష్మి అలం కారంలో అమ్మవారు భక్తులందరికీ దర్శనమి చ్చారు ఉభయ దాతలు విజ్జగిరి వెంక ట్రావు పుష్ప గార్లు ఆలయ అర్చ కులు శ్రీని వాసులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రీజినల్ ఆఫీస్, హైదరాబాద్. నం.157/6, మొదటి అంతస్తు, సిహెచ్ఎబి కాంప్లెక్స్, స్టేషన్ రోడ్, గన్ రాక్ ఎన్క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్- 500 009.

[నిబంధన 8 (1) చూడుము]

స్వాధీనత ప్రకటన

(స్థిరఆస్తి కొరకు)

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు,సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం -2002 కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు-2002 నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత **ఎం/ఎస్.తృప్తి ట్రేడర్స్**, డోర్ నం.5 48, షాప్ నం.2, సత్యనారాయణ రైస మిల్ కాంపౌండ్, ఉస్మాన్ సాహెబ్ పేట్ ఎస్పీఎస్ఆర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524002, దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని **(1) శ్రీ ఇమ్మడిశెట్టి మల్లికార్జునరావు & హామీదారులు (2) శ్రీమతి ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల & (3) ఇమ్మడిశెట్టి విజయకుమార్,** అందరూ నివసించునది: ఫ్లాట్ నం. 102, 1వ అంతస్తు, జేవి రాజు హెరామ్స్, శ్రీరంగరాజపురం, స్టోన్హౌస్పేట్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524002. వీరికి నోటీసులో ప్రస్తావించబడిన విధముగా భవిష్యత్తు వడ్డీ మరియు వ్యయాలతో 06.08.2023 నాటికి ఎం/ఎస్. **తృప్తి ట్రేడర్స్** ఖాతాలో పరపతి సౌకర్యాలకు సంబంధించి **రూ.1,57,11,058.24** (ఒక కోటి యాభైఏడు లక్షల పదకొండువేల యాభై ఎనిమిది రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) లను సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ చట్టంలోని సెక్షన్ 13(2) కింద **తేది.07.08.2023** న డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది.

సదరు బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు, 2002 లోని నిబంధన 8తో చదివే చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్సెక్షన్-4 కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న ఆస్తులలో **ఐటెమ్ నం.1 & 2 లను లాంఛనప్రాయంగానూ, మరియు ఐటెమ్ నం.3ని భౌతికంగాను అక్టోబరు 17, 2023** న స్వాధీన పరచుకున్నందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై వ్యయాలతో 30.09.2023 నాటికి **ఎం/ఎస్ తృప్తి ట్రేడర్స్ ఖాతాలో పరపతి సౌకర్యాలకు సంబంధించి రూ.1,91,80,100.37 (ఒక కోటి తొంభై ఒక్క లక్షల ఎనభై వేల వంద రూపాయల ముప్పైఏడు పైసలు మాత్రమే)** లకు గాను **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్** చార్జికిలోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో వున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

స్థిర ఆస్తి వివరాలు :

ఐటెమ్ నం:1 ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల సొంతంగా కలిగియున్న ఆస్తి: శ్రీమతి ఇమ్మడి సుశీల @ఇమ్మడిశెట్టి వెంకట సుశీల పేరుతో అన్ని అనుభవ హక్కులు & మెరుగుదలలతో పాటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్హౌస్పేట సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, నెల్లూరు బిట్-2 ప్రాంతం, శ్రీరంగరాజపురం, ఉస్మాన్ సాహెబ్ పేటలో ఉన్న సర్వే నం.187/2 నందు మొత్తం 880 చదరపు గజాల భూమి నుంచి 50.16 చదరపు గజాల అవిభాజ్య భూమి వాటాతో కలిసి స్టిల్ట్ ఫ్లోర్లో నం.102 80 చ॥అ॥ల కారు పార్కింగ్తో పాటు ఉమ్మడి ప్రదేశాలు మరియు సౌకర్యాలు, ఇతర సదుపాయాలలో అన్ని హక్కులతో 1550 చదరపు అడుగులు లేదా 143.999 చదరపు మీటర్ల ప్లింత్ ఏరియాతో "జె.వి. రాజు హెరామ్స్" నివాసిత సదుపాయంలోని గ్రౌండ్ ఫ్లోర్లో నిర్మించిన ఫ్లాట్ నం.102 ఆస్తి మొత్తంగా. స్టోన్హౌస్పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తేదీ: 10.09.2015 నాటి విక్రయ డాక్యుమెంట్ నెం.4418/2015 లో మరింత విపులంగా వివరించబడింది. **హద్దులు:** ఉత్తరం: ప్రభుత్వ పిల్లల ఆస్పత్రికి అనుకుని ఉన్న ఈ హౌస్ యొక్క సొంత కాంపౌండ్ గోడ, దక్షిణం: కొంత విస్తీర్ణం ఉదయ సుజాతమ్మ ఇంటికి ఆనుకుని ఉన్న ఈ హౌస్ యొక్క సొంత కాంపౌండ్ గోడ మరియు కొంత విస్తీర్ణం ఉదయ సుజాతమ్మ యొక్క తదుపరి ఇంటి యొక్క గోడ, తూర్పు: కొంత విస్తీర్ణం రోడ్డు, కొంత విస్తీర్ణం రాచమళ్ల లక్ష్మి, రాచమళ్ల శివప్రసాద్ ఇళ్లు, పడమర: కొంత విస్తీర్ణం ప్రభుత్వ పిల్లల ఆస్పత్రికి ఆనుకుని ఉన్న ఈ హౌస్ యొక్క సొంత కాంపౌండ్ గోడ, కొంత విస్తీర్ణం ఇతరుల ఇల్లు.

ఐటెమ్ నం:2 ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల సొంతంగా కలిగియున్న ఆస్తి: శ్రీమతి ఇమ్మడి సుశీల @ఇమ్మడిశెట్టి వెంకట సుశీల పేరుతో అన్ని అనుభవ హక్కులు, మెరుగుదలలు, నిర్మాణాలతో పాటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, స్టోన్హౌస్పేట మెయిన్ రోడ్డు (నరుకూరు రోడ్డు) వద్ద పాత మున్సిపల్ ఎసెస్మెంట్ నం. 6306/10328, కొత్త ఎసెస్మెంట్ నం.1031006695, పాత డోర్ నం.320, కొత్త డోర్ నం.306, మున్సిపల్ వార్డ్ నం.5, సర్వే నం.111/2, నెల్లూరు బిట్-2 ఏరియా నందు 147 చదరపు అడుగులు లేదా 13.656 చదరపుమీటర్ల ఎంటిసి పైకప్పు నిర్మాణం మరియు 177 చదరపు అడుగులు లేదా 16.443 చదరపు మీటర్ల ఆర్సీసీ పైకప్పు నిర్మాణంతో 4 అంకణముల 36 చదరపు అడుగులు లేదా 36 చదరపు గజాల స్థలం మొత్తంగా. స్టోన్హౌస్పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తేదీ: 27.08.2012 నాటి విక్రయ దస్తావేజు నెం.3766/2012 లో మరింత విపులంగా వివరించబడింది. **హద్దులు:** ఉత్తరం: ఈ ఇల్లు మరియు మునగ చలపతి & ఇతరులకు చెందిన షాప్ మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఈ షాపు మరియు భావనసి నందకిషోర్ కు చెందిన షాప్ మధ్య ఉమ్మడి గోడ, పడమర: ఈ షాపు మరియు బెల్లంకొండ రాజేంద్ర & ఇతరులకు చెందిన షాపు మధ్య ఉమ్మడి గోడ.

ఐటెమ్ నం:3 ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల సొంతంగా కలిగియున్న ఆస్తి: శ్రీమతి ఇమ్మడి సుశీల @ఇమ్మడిశెట్టి వెంకట సుశీల పేరుతో అన్ని అనుభవ హక్కులు, మెరుగుదలలు, నిర్మాణాలతో పాటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, స్టోన్హౌస్పేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, నవలాకులతోట గ్రామం, అల్లిపురం మజారా, నవలాకులతోట గ్రామ పంచాయితీలో సర్వే నం.254/2, ఫ్లాట్ నం.23లో ఉన్న 16.66 అంకణాలు లేదా 133.33 చదరపు గజాల భూమి మొత్తంగా. స్టోన్హౌస్పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తేదీ: 28-04-2011న రిజిస్టరు కాబడిన తేదీ: 21.10.2010 నాటి విక్రయ దస్తావేజు నెం.2817/2011 లో మరింత విపులంగా వివరించబడింది. **హద్దులు:** ఉత్తరం: ఈ ప్లాటులో మిగిలియున్న స్థలం, దక్షిణం: ఫ్లాట్ నం.24 ఆధారంగా ఉన్న స్థలం, తూర్పు: రోడ్డు మరియు పడమర: ఫ్లాట్ నం.18 ఆధారంగా ఉన్న స్థలం.

తేదీ : 17-10-2023
ప్రదేశం : నెల్లూరు జిల్లా

సం/-అధీకృత అధికారి
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి మండల స్థాయి శిక్షణ లో నేదురుమల్లి

విశాలాంధ్ర - రాపూరు:ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కా ర్యక్రమం పై మండల ప్రజా ప్రతి నిధులు,గృహ సారధులు,గ్రామ వార్డు,వాలంటీర్ల కు ఇంటింటి ప్రచారం రాపూరు మండల స్థా యి శిక్షణను ప్రారంభించిననేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి.రాపూ రు లోని మద్దిలమడుగు సెంట ర్ లోని తెలుగు గంగ గెస్ట్ హౌస్ లో బుధవారం రాపూరు మండ ల ప్రముఖులు మాజీ ఎఎంసి చెర్మన్ పాపకన్నుమధుసూధన రెడ్డి,వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పా పకన్ను దయాకర్ రెడ్డి, రాపూరు జెసిఎస్ ఇంచార్జీ దం దొలు నారాయణ రెడ్డి అద్వా ర్యాన జరిగిన కార్యక్రమంలో తి రుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులుమరియు వేంకటగిరి నియేజక వర్గ సమన్మయ కర్త నేదురు మల్లి ప్రత్యక్ష పర్యేక్షణ లో పాల్గోన్న ఆంధ్రప్రదేశ్ కి జగ నన్నె ఎందుకు కావలి అనే కా ర్యక్రమంలో రాపూరు మండలం లోని జడ్ పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు ఎపార్టీ మండల అధ్యక్షులు, జేసీయస్ మండల ఇంచార్జి,సచివాలయం కన్వీనర్లు ఇతర సీనియర్ మం డల, గ్రామ స్థాయి నాయకులు, గృహ సారథులు, గ్రామ/వార్డు వాలంటీర్లు,నియోజకవర్గ సో షల్ మీడియా కమిటీ మరియు సచివాలయం సోషల్ మీడియా సభ్యులతో సమావేశమును ఏర్పాటు చేసినారు.నేదురు మల్లితో పాటు మండల ప్రము ఖులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి, దందొలు నారాయణరెడ్డి, రా పూరు మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్,ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవ స్థాన పాలకవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి,వైఎస్ఆర్ సీపీతిరు పతి పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు కయ్యూరి చెంచు రా మిరెడ్డి,మండల ఎఎంసి మాజీ వైస్ చెర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వ ర్లు,మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహ రెడ్డి,శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ మండల నాయకులు శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి,నెల్లూరు శివకు మార్ రెడ్డి,రాపూరు మేజర్ పం చాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ,బొద్దు మధుసూదన రెడ్డి,ఏటూరు విజయశేఖర్ రెడ్డి,ఉమామ





హేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ పిట్టబొయిన వేంకట సుబ్బయ్య,ఎస్ టి,ఎస్సి, బిసి, మైనారిటీ యునై టెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు,సచివాల య కన్వీనర్ సయ్యద్ అరీఫా, ఎం పిటిసి లు పాల్గోన్న సమా వేశం లో నేదురు మల్లి రాంకు మార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే నినాదం పైపార్టీ మండల అ ధ్యక్షులు పాపకన్ను దయాక ర్ రెడ్డి,జెసిఎస్ ఇంచార్జీ దందో లు లక్ష్మీ నారాయణ రెడ్డి అద్వా ర్యన ఇంటింటి కి ప్రచారం ఎలా చేయాలి అనేదానిపై నాయకు లకు,కార్యకర్తలకు, వాలంటీర్ల కు దిశ నిర్దేశం చేసి నారు.ఈ సమావేశంలో పలువురు నా యకులు మాట్లాడడం జరిగింది.